క్లుప్తంగా

శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె సిటీ: మహాశివరాత్రి పురస్కరించుకుని మదనపల్లె ఆర్టీసీ 1,2 డిపో బస్సులు శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడిపారు. తంబళ్లపల్లె మల్లయ్యకొండకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిపారు.నిమ్మనపల్లె మండలం తవళం నేలమల్లేశ్వరస్వామి ఆలయం, కలకడ ఝరికోన, తలకోన, అంగళ్లు మల్లయ్యకొండలకు ప్రత్యేక బస్సులు నడిపినట్లు డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు.

నేడు రథోత్సవం

పెద్దతిప్పసముద్రం: మండలంలోని టి సదుం పంచాయతీ చెన్నరాయునిపల్లి సమీపంలోని పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన పార్వతీ సమేత సంఘమేశ్వర స్వామి ఆలయంలో మహా శివ రాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. శనివారం బ్రహ్మ రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై రథోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన పది ప్రశ్న పత్రాలు

పెద్దమండ్యం: పది ప్రశ్నపత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంబంధిత అధికారులు శుక్రవారం భద్ర పరిచారు. ఈ నెల 18 నుంచి పదో తరగతి పరీక్షలకు మండలంలోని పెద్ద మండ్యం, కలిచెర్ల ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య సెట్ 1 ప్రశ్నాపత్రాలు ఉపాధ్యాయులు భద్రపరిచారు.

టెన్త్ విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత



విద్యా సామగ్రి అందజేస్తున్న అబ్దుల్ కలీం

వాల్మీకిపురం: స్థానిక జెడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ప్యాడ్లు, పెన్‌లు, పెన్సిల్లు, రబ్బర్లు పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, తన తండ్రి జిల్లా వక్ఫ్ కమిటీ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ జలీల్ సాహెబ్ జ్ఞాపకార్థంగా విద్యా సామగ్రి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ శ్రేణి మార్కులను సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. టాప్‌టెన్‌లో రాణించిన విద్యార్థికి తాను రూ.10,116 బహుమానంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు శంకరప్ప, కరీముల్లా, గుల్జార్, అలీఖాన్, అయాజ్, మెహరాజ్, నవాజియా బేగం, రోషన్ జమీర్ పాల్గొన్నారు.

అన్నదాత ట్రస్టుకు విరాళాలు

తంబళ్లపల్లె: మల్లయ్యకొండ మల్లికార్జున స్వామి అన్నదాన ట్రస్టుకు శుక్రవారం భక్తులు విరాళాలు అందజేశారు. దబ్బలగుట్టపల్లెకు చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్ అమరావతి, వెంకటరమణారెడ్డి దంపతులు రూ.50,0116లు విరాళంగా అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. మదనపల్లె ఆర్టీసీ డీఎం వెంకటరమణారెడ్డి , అసిస్టెంట్ మేనేజర్ రేవతిలు రూ.10వేలు విరాళం ఇచ్చారు. దాతలను సత్కరించి మెమెంటోలు అందజేసి వారి దాతృత్వాన్ని అన్నదాన కమిటీ చైర్మన్ రమణారెడ్డి, కమిటీ సభ్యులు అభినందించారు.

18 మంది జూదరుల అరెస్ట్

రామసముద్రం: మండలంలో శుక్రవారం 18 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ చంద్రశేఖర్ ఒకప్రకటనలో తెలిపారు. కాప్పల్లె, పైగడ్డ ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఈ దాడిలో కాప్పల్లెలో 9 మంది, పైగడ్డలో 9 మందిని పట్టుకుని వారి నుంచి రూ.69,580 లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పుంగనూరు కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

మదనపల్లె: జూదమాడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు టుటౌన్ ఎస్.ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం ఎస్‌బిఐ కాలనీలో గజ్జలకుంట సమీపంలో జూదమాడుతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. మదనపల్లె పట్టణానికి చెందిన నాగమల్లు, ఆనంద్, ప్రకాష్‌నాయుడు, బాలాజీ, చంద్రమోహన్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి వద్ద నుంచి రూ.15800 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎస్టీ పునరుద్ధరణే లక్ష్యంగా 24న శంఖారావసభ

మదనపల్లె : వాల్మీకి, బోయల ఎస్టీ పునరుద్ధరణే లక్ష్యంగా వాల్మీకి సంఘాలన్నీ రాజకీయాలకు అతీతంగా ఈనెల 24వ తేదీన మదనపల్లెలో శంఖారావసభను నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘ నాయకులు తెలిపారు. శుక్రవారం చిత్తూరు బస్టాండ్ సర్కిల్‌లోని వాల్మీకి విగ్రహం వద్ద శంఖారావసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు భారీసంఖ్యలో వాల్మీకి, బోయలు కదలి రావాలని, తద్వారా ఎస్టీ జాబితా పునరుద్ధరణ సాధించుకుందామని పిలుపునిచ్చారు.

హరహర మహాదేవ..శంభోశంకర

- శివనామస్మరణలతో పులకించిన శివాలయాలు
- కనుల పండువగా స్వామి కల్యాణోత్సవాలు



మదనపల్లె: స్వామి దర్శనం కోసం క్యూలో భక్తులు



ప్రత్యేక అలంకరణలో మంజునాథస్వామి

మదనపల్లె సిటీ: శివనామస్మరణలతో శివాలయాలు మార్మోగిపోయాయి. శివరాత్రి పండుగ సందర్భంగా మదనపల్లె పట్టణంలో శుక్రవారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు శివ రాత్రి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక దేవళంవీధిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి నాలుగు యామాలు పూజలు చేశారు. అర్చకులు ఫణికుమార్‌శర్మ ఉదయం పంచఫలమృత మహన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయాన్ని పూలతో అలంకరించారు. భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. స్థానిక సీటీఎం రోడ్డులోని మంజునాథస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక అలంకరించి పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక వరాల ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామిని రుద్రాక్షలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో పరమశివునికి భక్తుల స్వహస్తాలతో జలాభిషేకం చేశారు. ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం భక్తులకు ఆకట్టుకుంది. స్థానిక బర్మా వీధిలోని సాయిబాబా ఆలయంలో శివరాత్రి పురస్కరించుకుని శివుడికి అభిషేకాలు పూజలు చేశారు. అనంతయ్య బంగ్లావీధిలోని పంచాలింగాల మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.భక్తులే స్వయంగా శివలింగాలకు పాలాభిషేకం చేశారు.

రూరల్ మండలంలో..

మదనపల్లె మండలంలో సీటీఎంలో గెవిగుండులో వెలసిన గవిగంగాధరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కుమారస్వామి,బాలాజీలు ప్రత్యేక అభిషేకాలు చేశారు. కాశీవిశ్వేశ్వరస్వామి, మదనపల్లె మండలం వేంపల్లెలోని మల్లయ్యకొండలోని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

రామసముద్రం: మండలంలోని పలు శివాలయాలు మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ఆలయాలు హరనామస్మరణతో మారుమ్రోగాయి. మండల కేంద్రంలోని శ్రీవాలీశ్వరస్వామి, శ్రీచంద్రశేఖరస్వామి, మూగవాడిలోని పార్వతిసమేత శ్రీ పుండీశ్వరస్వామి, ఆర్.నడింపల్లి పంచాయతీ బల్లసముద్రం కొండపై వెలసిన శ్రీవాలీశ్వరస్వామి, గుంతయంబాడిలోని శ్రీపుండరీశ్వరస్వామి ఆలయాల్లో పూజలు జోరందుకున్నాయి. ఉదయం నుంచి భక్తులు ఉపవాసాలతో శివాలయాలలో అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

హోరెత్తిన శివనామ స్మరణ

పీలేరు : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివనామస్మరణతో భక్తులు ఆది దంపతులను దర్శించుకున్నారు. శుక్రవారం తెల్లవారిజామున 3 గంటల నుంచే మహా శివరాత్రి ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు, అభిషేకాలతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పీలేరు పట్టణం నడుం మార్గంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం, శివపార్వతులకు ప్రత్యేక అలంకరణ, మహామంగళహారతి, నగర సంకీర్తన, సాయంత్రం అత్యంత వైభవంగా గిరిజా కళ్యాణం, రాత్రి లింగోద్భవ సమయంలో హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివునికి 108 లీటర్లతో పాలాభిషేకం చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు విరూపాక్షం కుమార్‌శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. అలాగే తలపుల పంచాయతీ మద్దిండాల మల్లేశ్వరాస్వామికి, శివరామపురంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

కేవీపల్లె : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని గోరంట్లపల్లె పంచాయతీ జంగంపల్లెలో వెలసిన శ్రీ భ్రమరాంభిక సమేత శ్రీ మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలమూర్తులకు రుద్రాభిషేకము, సహస్ర లింగార్చన చేపట్టారు. అలాగే వేదపారాయణము, గణపతి హోమము, రుద్రహోమము, మృత్యుంజయ హోమం, లఘు పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరవిందో ఫార్మసీ అధినేత నిత్యానంద రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సాయంత్రం కన్నుల పండువగా కల్యాణోత్సవం, లింగోద్భవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే వగ్గ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సొరకాయలపేట పంచాయతీలోని మల్లయ్య మొరంపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శంభో..శివశంభో..

తంబళ్లపల్లె: మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయం శుక్రవారం శివనామస్మరణతో మారుమ్రోగింది. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కాలినడకన కొండ ఎక్కి స్వామిని సందర్శించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్‌రెడ్డి, ఈవో రమణల ఆధ్వర్యంలో పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో సందర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. బెంగళూరు రియల్టర్ మల్లికార్జున రెడ్డి దంపతులు రూ.లక్షల ఖర్చుతో ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. వారిని ఎమ్మెల్యే అభినందించారు. వేలాది మంది భక్తులు స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించారు. స్వామి ఉత్సవ విగ్రహాన్ని తేరుపై అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. శివతాండవ నృత్యం భక్తులను అలరింప చేసింది. మల్లయ్య కొండ ఆలయ మాజీ చైర్మన్ భక్తుల సౌకర్యార్థం ఉచితంగా మూడు బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: మండలంలోని గుర్రంకొండ, తరిగొండ, ఎగువబురుజుపల్లె, సరిమడుగు, ప్యారంపల్లె గ్రామాల్లో శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. శుక్రవారం వేకువ జామున 5 గంటల నుంచే ఆలయాల్లో భక్తుల సందడి మొదలైంది. ఆలయాల్లో పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుర్రంకొండ, సరిమడుగు గ్రామాల్లోని శ్రీ సిద్ధమల్లేశ్వర స్వామి ఆలయాల్లో ఏక రుద్రాభిషేకం కావించారు. సరిమడుగు శివాలయంలో స్వామివార్లకు రంగరంగ వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ర్వాహకులు భక్తుల తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

శివాలయాలలో ప్రత్యేక పూజలు

కలికిరి: పట్టణంలో వెలసిన శ్రీసోమేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి పంచామృతం, క్షీరాభిషేకాదులు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. రాత్రి ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మేడికుర్తి బాహుదానది ఒడ్డున వెలసిన ఆగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు హరి స్వామి ఉదయం నుంచి స్వామి వారికి అర్చన, అభిషేకం, విశేష అలంకరణ చేశారు.

ప్రత్యేక పూజలు

పెద్దమండ్యం: మండలంలోని పాపేపల్లె లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, పెద్దమండ్యం యోగభోగేశ్వరస్వామి ఆలయం, తాటిమాకులపల్లెలో శివాలయం, శివపురం వద్ద వెలసిన నేలమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంబళ్లపల్లె మల్లయ్యకొండపై వెలసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు నేలమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద వెలిగల్లుకు చెందిన అన్నదాన కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

పెద్దతిప్పసముద్రం: మండలంలోని ఆలయాలు శివ నామ స్మరణలతో మార్మోగాయి. పీటీఎంలోని ప్రసన్న విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు, పార్వతీ కళ్యాణం, శివుని విగ్రహానికి పాలాభిషేకం, అన్నమయ్య ప్రాజెక్టు కళాకారులచే సంకీర్తనలను ఆలపింపజేశారు. అంకిరెడ్డిపల్లి సమీపంలో వెలసిన భైరవేశ్వర స్వామి ఆలయంలో పూజలతో పాటు భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. చెన్నరాయునిపల్లి సమీపంలో వెలసిన సంఘమేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

గజ వాహనంపై సిద్దేశ్వరస్వామి

కలకడ : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా కలకడ పురవీధులలో శ్రీకామాక్షిసమేత సిద్దేశ్వరస్వామి గజవాహనంపై ఊరేగారు. ప్రతి ఏడాది నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా గాండ్ల కులస్తులు ఏర్పాటు చేసిన వారికి కేటాయించిన గజ వాహనంపై ప్రత్యేకంగా అలంకరించిన చాందినీ బండిలో స్వామివారు ఇంటింటి పూజలు అదుకున్నారు.

కిటకిటలాడిన నేలమల్లేశ్వర స్వామి ఆలయం

నిమ్మనపల్లె : మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం, యోగ నేలమల్లేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు వైభవంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరగా రావడంతో ఆలయం కిటకిటలాడింది. స్వామి వారికి విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కామేశ్వర కళ్యాణం కన్నుల వండుగగా నిర్వహించారు. రాత్రి జాగరణలో భాగంగా, నాయునివారిపల్లె నాట్య కళా మండలి వారిచే, సాసవుల చిన్నమ్మ కథ నాటకాన్ని ప్రదర్శించారు. ఉత్సవ ఏర్పాట్లను గారబురుజు రమణారెడ్డి, ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, గంగాధర, శంకర, రవి, రమేష్ తదితరులు పర్యవేక్షించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, స్వామివారిని దర్శించుకున్నారు.

బి.కొత్తకోటలో

బి.కొత్తకోట: మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం స్థానిక చౌళేశ్వరాలయంలో విశేష పూజలు చేశారు. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామిని దర్శించుకొన్నారు. మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అలాగే చెన్నకేశవ, సాయిబాబా ఆలయాల్లోనూ శివరాత్రి వేడుకలు జరిగాయి. సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక అలంకరణలు చేశారు.

మల్లయ్య కొండపై భక్తుల సందడి

కురబలకోట : అంగళ్లు మల్లయ్య కొండపై శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అట్టహాసంగా సాగాయి. రాత్రి మౌనికచే భరత నాట్యం చూపరులను ఆకట్టుకుంది. స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా సాగింది. అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ ప్రాంతాల భక్తులు, సందర్శకులతో మల్లయ్య కొండ కిటకిటలాడింది. జెడ్పీటీసీ దంపతులు బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివయ్య సేవలో నిసార్ అహ్మద్

మదనపల్లె సిటీ: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక నీరుగట్టువారిపల్లెలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో జరిగిన స్వామి ఊరేగింపు ఉత్సవాల్లో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ పాల్గొన్నారు.స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట కురబ సంఘ ఆ నాయకులు జబ్బల శ్రీనివాసులు, కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు, శీలం రమేష్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలికిరి : విశేష అలంకరణలో సోమేశ్వరస్వామి



పెద్దతిప్పసముద్రం: ప్రత్యేక అలంకరణలో భైరవేశ్వరుడు



నిమ్మనపల్లె: విశేష అలంకరణలో నేలమల్లేశ్వరుడు



బి. కొత్తకోట: విశేషాలంకరణలో చౌళేశ్వరస్వామి



అంగళ్లు మల్లయ్య కొండపై బారులు తీరిన జనం



రామసముద్రంలో ప్రత్యేక పూజలు



పీలేరు: కాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం



తంబళ్లపల్లె: కాలినడకన ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



సిద్ధమల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సీఎం జగనన్న వెంటే ముస్లిం మైనారిటీలు



ఎన్నికల ప్రచారంలో డాక్టర్ హబీబ్‌బాషా

పీలేరు : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ముస్లిం మైనారిటీలు ఉన్నారని పంచాయతీ రాజ్ జిల్లా అభివృద్ధి సలహామండలి సభ్యుడు డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. శుక్రవారం పీలేరు పట్టణంలోని పెద్దమసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన అభివృద్ధిని చూసి ఎంపీ మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమపథకాలు యదావిధిగా కొనసాగాలంటే రాష్ట్రానికి జగనన్న రెండో సారి ముఖ్యమంత్రిని చేసుకోల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్.వి. చలపతి, ఎంపీటీసీలు ఇబ్రహీం, జోహార్, వార్డు మెంబర్లు అబీద్, పరమేష్, రమణ, ఏఎంసీ డైరెక్టర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సొంత నిధులతో బోరుమోటారు ఏర్పాటు



బోరు ప్రారంభిస్తున్న దృశ్యం

పీలేరు రూరల్ : మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బిస్మిల్లా ఆటో యూనియన్ కాలనీకి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సొంత నిధులు రూ. 2 లక్షలతో బోరు, మోటారు ఏర్పాటు చేశారు. శుక్రవారం జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, సర్పంచ్ సురేష్ కాలనీ శిలాఫలకానికి, బోరుకు ప్రత్యేక పూజలు చేసి నీళ్లు వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో నగర్‌లో సుమారు 80 మంది ఆటో డ్రైవర్లు ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. మాజీ సర్పంచ్ హుమయూన్, హబీబ్‌బాషా, నాయకులు బదేషా వలి, రెహమాన్, శివానాయక్, చిరంజీవి, డాక్టర్ బాబ్జాన్, లోక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న చింతల సాయిక్రిష్ణారెడ్డి

వాల్మీకిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయిక్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని గంగమ్మ గుడివీధి, నమాజ్‌కట్టవీధి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నవరత్నాలతోపాటు ప్రజలకు అవసరమయ్యే ప్రతీది పథకాల రూపంలో అందించి, ప్రజలకు భరోసా అందించడమే సీఎం జగన్ ఆశయమన్నారు. ఐదేళ్ల కిందట ఉండేందుకు ఇళ్లు కూడా లేని పేదలు, తమ ప్రభుత్వంలో సొంతిళ్లు, వృత్తి పరంగా ఆర్థిక ఆసరా పొందినట్లు వెల్లడించారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, అందుకే మళ్లీ మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. సీఎం జగన్ గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక వైపు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. మారుమూల ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు నిర్మిస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. జగన్ మళ్లీ సీఎం కావడానికి ప్రజలు తమ సంపూర్ణ మద్దతు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతల శివానంద రెడ్డి, సాగుబడి ఆనంద రెడ్డి, సుధాకర, సత్తిరెడ్డి, షాహెద్, రమణారెడ్డి, ఇర్ఫాన్, గణేష్, అషర్, రవి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి







వైద్యులు శ్రీనాథ్, రజనిలను సన్మానిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు, మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, వాల్మీకిపురంలో మహిళలను సన్మానిస్తున్న నాయకులు

మదనపల్లె సిటీ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనాథ్‌గుప్తా, రజని అన్నారు. శుక్రవారం స్థానిక సీటీఎం రోడ్డులోని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. వైద్యులు మాట్లాడుతూ అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడి రాణిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలు క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. స్త్రీ విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు శ్రీనాథ్, కార్యదర్శి అమరనాథ్, ఉపాధ్యక్షులు వి.వి.క్రిష్టారావు, కోశాధికారి లక్ష్మీదీపక్ తదితరులు పాల్గొన్నారు. పలువురు మహిళలను క్లబ్ తరపున ఘనంగా సన్మానించారు. స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూధన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాణిస్తూ తమవంతు పాత్రను పోషిస్తున్న స్త్రీ సృష్టికి మూలమన్నారు. మహిళా ఉపాధ్యాయులైన శైలజ, సరోజ, తారాబేగం, సంగీత, రహీమాబీ, నయూమ్ సుల్తానా, రబియా, గులాబ్‌జాన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు అమరనాథ్, ఈశ్వర్‌నాయక్, ప్రసాద్, ఆనంద్, అలీఖాన్, రవీంద్రారెడ్డి, అల్తాఫ్ బాషా పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

పీలేరు రూరల్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల పాత్ర ఒక తల్లిగా, ఒక చెల్లిగా, భార్యగా అనితరసాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికారిత విభాగం సమన్వయకర్త డాక్టర్ కవిత, అధ్యాపకులు డాక్టర్ రజిని, డాక్టర్ రోహిణికుమారి పాల్గొన్నారు.

స్త్రీ శక్తితో సమాజాన్ని శాసించాలి

వాల్మీకిపురం: సమాజ వికాసానికి స్త్రీ శక్తి ఎంతో అవసరమని అమ్మగా, భార్యగా, చెల్లిగా, ఉద్యోగినిగా అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నిర్మల, సర్పంచ్ గంగులమ్మ, వార్డు మెంబర్ శోభారాణిలను దుశ్శాలవతో సన్మానించారు. కార్యక్రమంలో మదనమోహన్ రెడ్డి, రాజేష్, మహబూబ్‌బాషా, ఆనంద, శ్రీనివాసులు, ఖాదరి, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో కేంద్రపోలీసు బలగాల కవాతు



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు, ఎస్ఎస్‌బీ బలగాలు

మదనపల్లె : ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో కేంద్రానికి చెందిన సహస్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ) కంపెనీ బలగాలు, మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసులు శుక్రవారం సాయంత్రం నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరి సర్కిల్ నుంచి బసినికొండ డీఎస్పీ కార్యాలయం వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ.. మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరారు.

జగనన్న పాలనలో గ్రామాలు అభివృద్ధి

గుర్రంకొండ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని జెడ్పీటీసీ సద్రీున్ ముక్తియార్, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని సంగసముద్రంలో నూతనంగా నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో కోట్లాది రుపాయలు వెచ్చించి ప్రభుత్వ భవనాలను నిర్మించడం హర్షణీయమన్నారు. మండలప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, సర్పంచ్ మంగళాంబ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అల్మాస్, రెడ్డిమోహన్, మగ్బూల్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వీహెచ్ఏ సమీనా పాల్గొన్నారు.